# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
## The Bombay Andhra Mahasabha & Gymkhana

సంపుటి - ౭౦ సంచిక - ౦౨ ఏప్రిల్- మే ౨౦౨౨


తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల..

# దర్పణం













జబర్దస్త్
ధూమ్ ధామ్
వినోదభరిత సాంస్కృతిక కార్యక్రమం

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

10/C, Lakhamsi Napoo Road, Dadar(E), Mumbai - 400 014. Phones : 24144377 / 24144388, Fax : 022-24119832

## MANAGING COMMITTEE



SANKU SUDHAKAR
PRESIDENT



TALLA NARESH
GEN. SECRETARY



BINGI SATYANARAYANA
TREASURER



BADUGU VISHWANATH
VICE PRESIDENT (ADMIN)



NADIMETLA YELLAPPA
VICE PRESIDENT (LIT.&GYM)



SMT. RADHA MOHAN
VICE PRESIDENT (CULTURAL)



BOMMAKANTI KAILASH
JT.SECRETARY (ADMIN)



GAJANGI VENKATEHWAR
JT.SECRETARY (LIT.&GYM.)



MACCHA SUJATA
JT.SECRETARY (CULTURAL)



TATIKONDA MOTIRAM
COMMITTEE MEMBER



SURUKUTLA SURESH
COMMITTEE MEMBER



ALLE SHANKARAYYA
COMMITTEE MEMBER



ADDAGATLA SRINIVAS
COMMITTEE MEMBER



PICHIKA RATNAMALA
COMMITTEE MEMBER



RAMPELLI GYANESHWAR
COMMITTEE MEMBER



SADULA RAMESH
COMMITTEE MEMBER



SHERLA PRAHALLAD
COMMITTEE MEMBER



VEMULA RAMCHANDRAM
COMMITTEE MEMBER



BILLA SURYAPRAKASH
CO-OPTED MEMBER



VASALA GANGADHAR
CO-OPTED MEMBER



DR. DUSSA KUMAR
SPECIAL INVITEE



V. SATYANARAYANA
SPECIAL INVITEE



G.B. RAMALINGAIAH
SPECIAL INVITEE



TALAKOKKULA SUBHASH
SPECIAL INVITEE

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
## The Bombay Andhra Mahasabha & Gymkhana


10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400014, Tel.: 24144377 / 24144388, Fax : 24119832
E-mail: mahasabha@gmail.com Web: www.bamsg.org





**దర్పణం** తెలుగు భాషా, సాహితీ, సంస్కృతీ, కళల, క్రీడల వార్తా విశేషాల పత్రిక **ఏప్రిల్-మే - 2022**



| అధ్యక్షులు / సారథ్యం |
|---|
| సంకు సుధాకర్ |
| **ప్రధాన కార్యదర్శి / సహకారం** |
| తాళ్ల నరేశ్ |
| **కోశాధికారి** |
| బింగి సత్యనారాయణ |
| **ఉపాధ్యక్షులు / సంపాదకులు** |
| నడిమెట్ల యెల్లప్ప |
| **సంపాదక వర్గం** |
| బదుగు విశ్వనాథ్<br>ఉపాధ్యక్షులు, పరిపాలన శాఖ |
| గురు డా॥ రాధా మోహన్<br>ఉపాధ్యక్షులు, సాంస్కృతిక శాఖ |
| బొమ్మకంటి కైలాశ్<br>సంయుక్త కార్యదర్శి, పరిపాలన శాఖ |
| శ్రీమతి మచ్చ సుజాత<br>సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక శాఖ |
| గాజెంగి వెంకటేశ్<br>సంయుక్త కార్యదర్శి, సాహిత్య, క్రీడా శాఖ |


**ఈ సంచికలో..** మహాసభ కార్యక్రమ వివరాలు, కవితలు, కథలు, వింతలు విశేషాలు, వ్యాసాలు... వార్తలు, వినోదాలు... కార్టూన్‌లు, ఇంకా ... మీకు నచ్చే, మీరు మెచ్చే, ఎన్నో ఫీచర్స్...

**కలిసి ఉంటే కలుగు బలం**

## ముందు మాట..

జీవిత సభ్యులందరికీ...

శ్రేయోభిలాశులందరికీ ...

నమస్సుమాంజలులు !!

రెండు సంపత్సరాల కాలం తరువాత ఒక మాహమ్మారి 'కరోనా' అనే వ్యాధి నుండి అష్టకష్టాలు ఎన్నో తిప్పలు పడి తప్పించుకుని మళ్లీ మీ ముందుకు వస్తున్నందుకు సంతోషిస్తున్నాము.

యావత్ ప్రపంచాన్నే వణికించిన కరోన మన దేశాన్ని కూడా ఎన్నో విధాలుగా నష్టపరిచింది మనము ఈ రెండేళ్ల కాలంలో ఎంతో మందిని, ఆత్మీయులను కోల్పోయినాము అందులో భాగంగా మ మహాసభ జీవిత సభ్యులను మాహసభకు ఎన్నో సేవలు అందించిన కొందరు మన ఆత్మీయులను కూడా కోల్పోయినాము.

ఎన్నో ఆశలతో వాగ్ధానాలతో మీ ముందుకు వచ్చిన మేము ఈ మహమ్మారి కారణంగా ఏమి చేయలేక పోయినాము ముఖ్యంగా ఎంతో కాలం నుంచి వేచియున్న మహాసభ అభివృద్ధి కార్యకాలాపాలకు ఒక రూపాన్ని ఇచ్చి ముందుకు సాగుదామనేలోపలనే ఈ మహమ్మారి యావత్ప్రపంచాన్నే ఎక్కడికక్కడే భాగం వణికించింది. అందులోనే ఒక అభివృద్ధి పనులు మనమంత ఏమిచేయక ఏమిచేయలే స్థితిలో ప్రభుత్వ ఆజ్ఞలను పాటిస్తూ ముందుకు సాగలేక నిస్సాహాయ స్థితిలో ఆయోమయంగా రెండు సంపత్సరాలను గడిపినాము. అందుకై మేము చింతిస్తున్నాను.

'కరోనా' కాలానికి ముందు ఒక సంవత్సరము మీ సహాయ సహకారాలతో అప్పుడప్పుడు కొన్ని కార్యక్రమాలను జరిపింది మీకు తెలిసిందే..

మేము పదవిలోకి వచ్చిన ఒక సంవత్సర కాలంలో అభివృద్ధి కార్యకలాపాలకు ఒక మంచి రూపాన్ని ఇచ్చి పనులు మొదలు పెడదామనుకునే కొద్ది రోజుల ముందుగా ఈ మహామ్మారి వచ్చి అన్నింటికి అడ్డంకులు కలిగించింది ఏమిచేయక ముందుకు సాగలేక ప్రభుత్వ ఆజ్ఞలను పాఠిస్తూ వేచియున్నాము.

ఇప్పుడప్పుడే ఈ మహమ్మారి నుండి విముక్తి పొంది మేము తలపెట్టిన అభివృద్ధి కార్యకలాపాలను మొదలు పెడుదామనుకునే లోగానే మా పదవి పరిమితకాలము ముగించడానికి వస్తుంది. ఏదిఏమైనా ప్రకృతి వైపరిత్యాలను భగవంతుని నిర్ణయాలను ఎవరూ ఆపలేరు, అనుకుంటూ కాలం పైనే భారం వదిలి రాబోయే ముంది కాలంలో .... మన మహాసభ జీవిత సభ్యులమందరము మన శ్రేయోభిలాశులందరు ఆశించి వేచియున్న అభివృద్ధి కార్యకలాపాలకు ఒక నుంచి ముహూర్తము రావాలని కోరుకుంటూ...

మీ అందరికి శిరస్సువంచి నమస్తు మాంజలులు తెలుపుకుంటున్నాము "సర్వేజన సుఖినోభవంతు" అనుకుంటూ గడచిన చేదు అనుభవాలను ఇకముందు ఎన్నడూ సంభవించకుండా కాపాడమని ఆ భగవంతున్ని అందరం వేడుకుంటూ ముందుకు సాగుదాం అందరం ఎప్పటిలాగానే కలసికట్టుగా వుందాం.

The show must go on అనే నినాదంతో ముందుకు సాగుదాం..!!

**సంకు సుధాకర్**
అధ్యక్షుడు

**తాళ్ళ నరేశ్**
ప్రధాన కార్యదర్శి

## సభ్యులకు కొన్ని సూచనలు




- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గానీ మారితే మాకు వెంటనే రాసి పంపండి.
- దర్పణంలో ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు, విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు, విశ్లేషణలు, సమీక్షలు రాసి పంపండి. ప్రచురణకు అర్హమైన వాటిని అవసరం వస్తే తగిన మార్పులు చేసి ప్రచురిస్తాం.

# మీ సేవలో... మహాసభ




ఆంధ్రమహాసభ అంటే కేవలం వినోద కార్యక్రమాల కేంద్రం మాత్రమే కాదు... ప్రతి మనిషి జీవితాన్ని చైతన్యపరిచే విజ్ఞాన భాండారం కూడా...!!

### ఆధ్యాత్మిక వెలుగుల కోసం



మనిషికి మానసిక ప్రశాంతతని కలిగించేందుకు దోహదపడేవి ఆధ్యాత్మిక కేంద్రాలే. మహాసభ ప్రాంగణంలోనే శ్రీవేంకటేశ్వర మందిరం ఉంది. నిత్యపూజలు జరుగుతుంటాయి. నిశ్శబ్దంగా ధ్యానం చేసుకునేందుకు ప్రత్యేక హాలు కూడా ఉంది. మీరెప్పుడైనా వచ్చి ఆ దేవదేవుణ్ణి దర్శించుకోవచ్చు. మొక్కులు తీర్చుకోవచ్చు. మోక్షమార్గంలో తరించవచ్చు...

**మహాసభ... మనందరి సభ... రండి...! కార్యక్రమాలు నిర్వహిద్దాం... విజయవంతం చేద్దాం...!!**

## తేది 21.03.2022, సోమవారము ఉదయం 10.00 గం॥ లకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం



దాదర్ లోని 'ది బొంబాయి ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా' మహిళా శాఖ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. సంస్థకు చెందిన హాలులో జరిగిన ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా సమాజ సేవకు రాలు మామిడి ఆశా, భానుమతి నృత్యా నికేతన్ సంస్థావకులు జి. రాజ్యలక్ష్మి, ఏఈఎస్ హైనక్కాల్ ఉపాధ్యాయురాలు సోమల్ జ్యోతి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మహిళా శాఖ కార్యవర్గ సభ్యులు అతిథులను సత్కరించారు. అదేవిధంగా కరోనా కాలంలో విశిష్ట సేవలం దించిన పది మంది తెలుగు మహిళలకు కరోనా యోధులుగా సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలి కలు, గృహిణిలు ప్రదర్శించిన నృత్యాలు ఆక ట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మహా సభ చైర్మన్ పోతు రాజారాం , బీఓటీ కార్యదర్శి వాసాల శ్రీహరి, అధ్యక్షుడు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి తాళ్ల నరేశ్, మహిళ శాఖ – కార్యవర్గ సభ్యులు సోమల్ లత, నడిమెట్ల భారతి, భోగ జ్యోతి, టి. కరుణశ్రీ, మిట్టపల్లి మమత, కస్తూరి సుజాత, సంగవేని విజయ, శ్యామల, ప్రియంవద, చిలివేరి విజయ, గుండేటి లక్ష్మి, –నక్క సునంద, యత్తం లత తదితర కార్యవర్గ ఆ సభ్యులు హాజరయ్యారు.








**సభ్యులకు కొన్ని సూచనలు**

**సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యలాంటి రంగాల్లో ఏవైనా అవార్డులు, రివార్డులు పొందినట్లయితే మాకు తెలియరాయండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి. ప్రచురిస్తాం.**

## తేది 02.04.2022, సోమవారము ఉగాది వేడుకలు



02-04-2022 శనివారం సాయంత్రం 6.00 గం।।ల నుండి శుభకృత్ నామ సందర్భంగా పంచాంగ శ్రవణము శ్రీ మోహన్ పంతులు గారిచే గావించబడినది. ఇట్టి పంచాంగ శ్రవణాన్ని ఆలకించడానికి మహాసభ జీవిత సభ్యులు పెద్ద ఎత్తున హాజరైనారు అనంతరము ఉగాది పండుగ ప్రత్యేకమైన షడ్రుచుల పచ్చడిని ఆహుతులకు అందించబడినది.

తరువాత ప్రతి ఏడాది మాదిరిగానే ఉగాది ప్రత్యేకమైన కార్యక్రమం “కవిసమ్మేళనం” జరుపబడినది ఇట్టి కవి సమ్మేళనానికి శ్రీ ఏనుగు నర్సింహారెడ్డి గారు (కవి, రచయిత అనువాదకులు) ముఖ్య అతిథిగా విచ్చేసినారు. మొత్తం పదిమంది కవులు ముంబాయి పరిసర ప్రాంతాల నుండి విచ్చేసి ఇట్టి కవిసమ్మేళనంలో పాల్గొన్నారు. శ్రీ యెల్ది సుదర్శన్, తోట సుదర్శన్, గుఱ్ఱం బాలరాజు, అంబల్ల జనార్ధన్, నాగెల్ల దేవానంద్, గాలి మురళిధర్, గట్టు నర్సయ్య, సంగెవేని రవీంద్ర, నడిమెట్ల యెల్లప్ప, జక్కని గంగాధర్, కవి సమ్మేళనములో పాల్గొని కవి సమ్మేలను విజయవంతం చేసారు.

అనంతరం ముఖ్య అథితి శ్రీ ఏనుగు నర్సింహారెడ్డి గారిని సన్మాన పత్రం, శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ముఖ్య అతిథి గారు మాట్లాడుతూ... ఆంధ్ర మహాసభను తన ఉపన్యాములో ఇలా ప్రశంసించారు.. బొంబాయి ఆంధ్ర మహాసభ వారి సాహిత్య సాంస్కృతిక సేవ తెలుగు రాష్ట్రాలలో సువిదితం, హైదరాబాద్‌లో జరిగిన 2017 ప్రపంచ తెలుగు మహాసభలలో బొంబై సభవారి ప్రాతినిధ్యం ఆనాటి సభలకు వన్నెతెచ్చింది. తెలుగు భాషకు ఏదురౌతున్న సవాళ్ళకు గుర్తించిన బొంబాయి ఆంధ్ర మహాసభ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ అందులో భాగంగా శుభకృత్‌నామ ఉగాది ఉత్సవాలు నిర్వహించి నన్ను అతిథిగా ఆహ్వానించినందుకు ధన్యవాదాలు.

సాహిత్యం ప్రభావశీలమైనది అందుకే కవులను అనధికారిక శాసనకర్తలు అంటారు. అయితే కవితా రచన ఆషామాషీ వ్యవహారం కాదు కవితన రక్త మాంసాలను నిత్యార్ధ్యహనానికి వినియోగించాలి. తన సంపదను తన సమయాన్ని తన ఆనందాన్ని కూడా తనజించి కవిత్వానికి వెచ్చించాలి అప్పుడే సాహిత్యా...... సమాజం గుర్తించుకుంటుంది.



# వయసు- చదువు



రచయిత
**అంబల్ల జనార్ధన్**




"ఇప్పుడు శ్రీ వరదయ్య గారికి కలెక్టర్ గారు జిల్లా ఉత్తమ రైతు పురస్కారం' ప్రదానం చేస్తారు." వ్యాఖ్యాత ప్రకటన. వరదయ్య వేదిక మీదికి వెళ్లాడు. ఆయనకు పూల గుచ్ఛం, జ్ఞాపిక, నగదు పురస్కారం ఇచ్చి, శాలువా కప్పి, కలెక్టర్ గారు సన్మానం చేశారు . "అభినందనలు వరదయ్యా! నీ విజయ రహస్య మేంటని కలెక్టర్ గారు అడుగుతున్నారు. ఆ విషయం చెప్పండి. అలాగే ఈ పురస్కారం లభించడం పట్ల మీ స్పందన తెలియజేయండి." అని మైకు వరదయ్యకిచ్చాడు. "కలెక్టర్ గారికి, వేదిక మీద ఉన్న పెద్దల్లకు, నా ముందున్న మీ అందరికి తెనార్తులు. నన్ను ఈ బహుమతికి ఎంపిక జేసిన మానుబావులందరికి నమస్తే. నేనెక్క సదూకోలేదు మా ఊల్లె గప్పుడు ఏడో తరగతి దాకనే ఉండే. ఆడికే ఇస్కూలు బందు జేసిండు మా బాపు (నాన్న). ఇగ ఆడికెల్లి గీ ఎగుసమే సేత్తున్న. అప్పుడు మాకు మూడు బిగాల పొలముండే. దాన్ని నా మేనత్ తోటి, ముప్పె బిగాలకు పెంచిన. మా బాపు జమాన్ల నాగలి, రెండెద్దులతోని దున్నుతుండే. గిప్పుడు నేను ట్రాక్టర్ తోటి దున్నుతున్న. గప్పుడు మోట బాయి కెల్లి నీల్లు మలుపుతుంటిమి. గిప్పుడు  మోటర్లతోని నీల్లు పడుతున్నం. మా జిల్లా ఆపీసర్లు జెప్పినట్టు, గదేదో డిప్ ఇరిగేసనట, దాంతోటి తక్క నీల్లతోనే ఎగుసం జేత్తున్నం.

ఒక్క వరి పంటతోనే పడుతలు (లాభం) పడదని, మా భూమిని పరీచ్చ జేపిచ్చి, భూమికి తగ్గ పంటలు అంటే పసుపు, మిరప, పప్పుదినుసులు, సోయా, శనిక్కయలు (వేరు సనగ) అలుకుతున్నం. మందులు (రసాయనిక ఎరువులు) బాగ తక్క వాడుకుంట, పెంటపెత్త, పెండ(పేడ)తోనే భూమి సారం కాపాడుకుంట, బలంగ జేత్తున్నం(సేంద్రీయ ఎరువులు వాడుతున్నాం). దాంతోని పంట గింజలల్ల బిగి ఎక్క ఉండి, మంచి దర పల్కుతున్నది. జిల్ల ఎగుసం ఆపీసర్లు సెప్పినట్టు, ఎగుసంల కొత్త కొత్త తరీకలతోని(పద్ధతులతో), నేను మా పొలాలల్ల పంటలు పండిచ్చుకుంట, మావూరి ఎగుసపోల్లకు, సుట్టు పక్కలున్న రైతులకు నాకు తోచిన సిట్కలు సెప్పి, అల్లు గూడా ఎక్క దిగుబడి తెచ్చేతందుకు మదత్ జేత్తున్న. గందుకనే మాకు గిట్లుబాటైతున్నది.

మేం కొంత మందిమి మంచి ఇండ్లుగట్టుకున్నం. గోజల (పశువుల) కొట్టాలకు, దానకు మా ఇంషెనుక ఇంతజాం(వసతి ఏర్పాటు) సేసినం. మా ఆడోల్లు, ఆవులను, బర్రెలను సాదుకుంట, పాల యాపారం సేత్తున్నరు. ఆ పసులకు మంచి దాన తెప్పిచ్చి తినవెడుతున్నం. దాంతోటి పసులు పాలెక్కిత్తున్నె. గిదంత మంచిగున్నది గని మాకు సదురాక మేము గొంత(కాస్త యెనుకబడ్డం. గిప్పుడు కలెక్టర్ సాబ్ ఏమో అన్నడు గని నాకు సమజ్ గాలే. నా ఇజ్జత్ పొయినట్టైంది. నాకు బాగ కరాబనిపిచ్చింది. మా ఊర్లల్ల, మా అసుంటోల్లకు సదుజెప్పే వ్యవత్త ఉంటే మేము గూడా ఇంకింత ఉశారైతం. ఎగుసపు పుస్తకాలు సది మేం గూడా ఇంకా ఎక్క దిగుబడి అచ్చే తరీకలు అమలు సేత్తం. నాకు ఇచ్చిన ఈ ఇనాం, మావూరి ఎగుసపోల్లకు, సుట్టు పక్కలున్న రైతులకు, గదేమో అంటరు గదా... ఆ.. అంకితం సేత్తున్న." వరదయ్య తన ప్రసంగం ముగించగానే కలెక్టరు గారితో సహా అందరూ చప్పట్లు కొట్టారు.

"జిల్లా వ్యవసాయ విభాగాధికారి శ్రీ భూపతి గారు మాట్లాడుతారు." వ్యాఖ్యాత ప్రకటించాడు. "మాననీయ కలెక్టరు గారికి, తోటి అధికారులకు, జిల్లా, మండల, గ్రామ పదాధికారులకు, ప్రేక్షక మహాశయులైన మీ అందరికి ప్రణామములు. ఈ రోజు శ్రీ వరదయ్య సన్మాన సభలో పాల్గొనడం నాకు ప్రత్యేకంగా ఉంది. నేనూ ఇదే ఊళ్లో పుట్టి, ఏడో తరగతి వరకు ఇక్కడే చదువుకున్నాను. అప్పుడు వరదయ్య నా తరగతి మిత్రుడు. ఇద్దరిదీ ఒకే బెంచి. (చప్పట్లు) మా నాన్న, అమ్మ, పొలం పనులు చేసేవారు. ఆ పనులు అప్పుడప్పుడు దొరికేవి, లేకపోతే లేదు. అందుకని మాకు రోజులు గడవడం కష్టంగా ఉండేది. ఆ కారణంగా, నా ఇక్కడి చదువు కాగానే నాన్న, మా కుటుంబాన్ని పట్నానికి తరలించారు. నేనక్కడ పదో తరగతి వరకు మాత్రమే చదువుకున్నాను. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్ల కాలేజీకి వెళ్లలేకపోయాను.

ఇంకా చదవాలనే నా తహతహ నన్ను స్థిమితం లేకుండా చేసింది. మా అమ్మ పనిచేసే ఇంటి సార్ సహాయంతో ప్రైవేట్ గా ఇంటర్ కు చదవడం మొదలు పెట్టాను. ఆ తర్వాత డిగ్రీ కూడా ప్రైవేట్ గా కట్టి ఫస్ట్ క్లాస్ లో పాసయ్యాను. ఆ సరికే కంప్యూటర్, టైపు, షార్ట్ హాండ్ కూడా నేర్చుకోవడంతో, ఓ ప్రైవేట్ కంపెనీ లో స్టెనోగ్రఫర్ గా మంచి జీతంతో, ఉద్యోగం దొరికింది. మా ఆర్థిక స్థితి మెరుగయింది.

మా నాన్న నాకు పెళ్లి చేసి తన బాధ్యత తీర్చుకున్నాడు. కాని నా బాధ్యతగా, ఇంకా చదివి, ప్రభుత్వ ఉద్యోగం చేపట్టాలనుకున్నాను. ఓ సంవత్సరం తర్వాత యం.కాం. కు చదవడం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల్లో నా యం.కాం. పూర్తి చేసే సరికి మాకు ఓ పాప పుట్టింది. అదే సంవత్సరం నేను రాష్ట్ర ప్రభుత్వ క్లాస్ వన్ ఉద్యోగ పరీక్ష పాసయ్యాను. ఒక సంవత్సరం ట్రైనింగ్ తర్వాత, మన జిల్లాకే పోస్టింగ్ ఇచ్చారు. మనది ప్రముఖంగా వ్యవసాయ ఆధారిత జిల్లా అవడంతో రైతుల ఆదాయం పెంచే పంటలు, పద్ధతులపై అధ్యయనం చేశాం. అవి అమలు పరిచే దిశగా చర్యలు తీసుకోవడం వల్ల ఇప్పుడు మన జిల్లా రాష్ట్ర మొత్తం మీద వ్యవసాయ ఉత్పత్తుల్లో మొదటి స్థానానికి చేరింది. (చప్పట్లు) అదే విధంగా ప్రతి ఎకరా పంట ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది.

నేను పుట్టిన గడ్డకు నా వంతు చేయూత ఇవ్వగలిగానని నాకు చాలా సంతృప్తిగా ఉంది. నేను ఈ స్థితికి రావడనికి ముఖ్య కారణం చదువు. నా పెళ్లిన తర్వాత కూడా నా చదువు కొనసాగించి, ఈ రోజు మంచి హోదాలో, మీ ముందు ఉన్నాను. ఇందాక వరదయ్య కోరినట్టు, మన జిల్లాలోని గ్రామాల్లో మళ్ళీ వయోజన విద్య తరగతులు నిర్వహించే అవసరం ఉంది. దీనిపై కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను. మన జిల్లా విజయంలో కీలక పాత్ర పోషించిన శ్రీ వరదయ్య గారిని, ఆయనను ఆదర్శంగా తీసుకొని మీ మీ పంటల ఉత్పత్తులు పెంచినందుకు మిమ్మల్ని, నా హృదయపుర్వకంగా అభినందిస్తూ, నా ప్రసంగం ముగిస్తున్నాను." "ఇప్పుడు మాననీయ కలెక్టర్ గారు తమ సందేశం ఇస్తారు" అని వ్యాఖ్యాత మైకు వారికి ఇచ్చాడు.

ఇంగ్లీషులో మాట్లాడిన ఆయన ప్రసంగాన్ని వ్యాఖ్యాత, తెలుగులో అనువాదం చేశాడు. "వేదికపై ఉన్న మా అధికారులకు, జిల్లా, మండల, గ్రామ, పదాధికారులకు, మీ అందరికి నమస్కారం. ఈ రోజున, మన జిల్లాకే వన్నె తెచ్చిన శ్రీ వరదయ్య గారిని, నా చేతులమీదుగా సన్మానించడం చాలా సంతోషంగా ఉంది. శ్రీ వరదయ్య గారి లాంటి రైతుల వల్ల మన జిల్లా, వ్యవసాయ పంటల ఉత్పత్తుల్లో రాష్ట్రంలోనే మేటిగా నిలిచింది. దానికి మీ అందరికీ హార్ధిక అభినందనలు. (చప్పట్లు). శ్రీ వరదయ్య గారి కోరిక ప్రకారం, త్వరలోనే మన జిల్లాలోని ప్రతి గ్రామంలో వయోజన విద్యా తరగతులు మొదలు పెడతామని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను.(చప్పట్లు). వయసు, చదువుకి అడ్డంకి కాదు. తల్లి, కొడుకు, తండ్రీ, కొడుకు, ఒకే సారి స్కూల్ ఫైనల్ పాసైన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. మీరందరు చదివి, ఇంకా మంచి పద్ధతుల్లో వ్యవసాయం చేసి, ఎక్కువ దిగుబడి సాధిస్తారని ఆశిస్తున్నాను. గ్రామ సర్పంచ్ వందన సమర్పణతో సభ ముగిసింది.

■■■

సాహితీ దర్పణం

## దివి లోని కవి... చిరస్మరణీయుడు.

అనునిత్యమూఉదయించే సూర్యభానుడు.
మదిలోని విశాల భావాల అక్షర సూరీడు.
అక్షరాలను ఆయుధాలు గా మలిచే ధీరుడు.
ఆకలిదప్పులు ఎరుగని నిత్య కృషీవలుడు.
ఆత్మ నివేదన నువెలికితీసేపౌర్ణమిచంద్రుడు.

ధైర్యానికి ప్రతీక అభ్యుదయభావాలకవి.
కత్తి కంటే పదునైన కలము తో తట్టేవాడు.
ప్రకృతి మాత ఒడిలో పులకించే పుంగవుడు.
నిజాన్ని నిర్భయంగా చెప్పేనిత్యసంతోషి.
ఆలోచనలను అక్షరాలుగారాసేకవీశ్వరుడు.
చిరస్థాయిగాపేరునునిల్పేచిరస్మరణీయుడు.
చివరికి కీర్తిని వెంట తీసుకెళ్ళేదికవిమాత్రమే.

**రాధా సురేష్ యర్జల్**
**పూణె (మహారాష్ట్ర)**

## Rain...on me.

Rain on me.
I have been longing to be free,
Tied by golden threads of delicately
woven silken thread.

Rain on me,
For Tired I am, I need a peaceful sleep.
This world seems to be race
Running endlessly.

Rain on me,
To wash off my fear,
As I pretend to be strong,
Though I am not.

Rain on me,
With the thunder and lightening
Piercing the sky.

Drench me with the eternal bliss,
Let the winds take me to lands,
Where no one needs to know and no
one needs to understand.

***Jyothilaxmi Lolam***

# మన పండగలు

సాహితీ దర్పణం

కరోనా
కరాళ నృత్యం చేసి
అలసిపోయింది.
హిందూ పండుగల
ఔన్నత్యం చూసి.
బారత పౌరుల క్రమశిక్షణ చూసీ...

లాక్ డౌన్ లు లెంపలేసుకున్నాయి
తరాతరాల
మన సాంప్రదాయాలను
డీకొనలేక.....
డీలా పడిపోయి.

విదేశీ కుట్రలు విపలమయ్యాయి
ఎన్నాళ్లైనా
ఎన్నేళ్లైనా....
ఎన్నో  రకాల వ్యాధులను
అంటగడధామనే.  .. కుట్రలతో...
కుతంత్రాలతో...
అతలాకుతలం చేద్దామని
ఏమీ...
చేయలేకా  డీలా పడిపోయింది.

అవును
భారతదేశం
ఎన్ని కుట్రలనైనా భరిస్తుంది.
దాని కున్న శక్తి అలాంటిది.

మన భూమిలో...
దైవ శక్తి దాగి ఉంది.
ఇతర దేశాలను ప్రేమతో
కలిపిఉంచే.... అరేబియా ,
బంగాళాఖాతం లాంటి సముద్రాల
సౌందర్యం.
మన నదుల
నడివడిక......
సరస్సుల
సోయగం .....

మన ఎత్తైన పర్వతాల పొగరు
దట్టమైన అడవుల అలంకారాలు

వెరసీ....
మన దేశ సంపద ముందు
ఎన్ని దేశాల కుట్రలైనా బలాదూరే....

ప్రతి
పండుగ ఒక విశేషం తో
కూడుకున్నదే....
నేటి తరం అంటున్న
సైంటిపిక్ రీజనే.....
ప్రతి పండుగా
మనకు సంస్కృతిని నేర్పినవే...!!

అందుకే నేను ఆరాదిస్తాను
రండి
మనందరం జరుపుకుందాం గర్వంగా
మన  చరిత్ర లకు సాక్ష్యలైనా మన
పండుగలను.

మీకు..
మీ కుటుంబ సభ్యులందరికీ
నా హృదయపూర్వక శుభకృత్ నామా
సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

- దేవానంద్ నాగెల్ల
ముంబయి


With Best Compliments from




Anu

CLOTHING
PROMOTIONAL



Prop. Ramesh Kokkula
9322660213, 9773782622

Mfg. of T-Shirts, Caps, Bags, Aproons & Pouch with Printing
of Corporate Logo's

Add. : Parel shiv Sandesh Co-Op. Hsg. Society, RC Shop 2., K.G.Nagar, D.S.Road,
Worli, Mumbai - 400018. email-anuclothing@gmail.com
Telefax : 24985385 / Cell No. : 9322660213.

# భారతీయులం

సాహితీ దర్పణం

కవిత

వివిధ రంగాల్లో ముందుంటూ
కష్టపడి నిజాయితీగా
సహన శీలత గలిగి ప్రతిభతో
దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేవారు
భారతీయులు

అద్భుత శిల్పకళ అపూర్వ చిత్రకళ లలో
నృత్య సంగీత సాహిత్యాలలో ఉద్దండులు
వేద వేదాంగాలలో ప్రవీణులు
ఆధ్యాత్మిక వేత్తలు భారతీయులు

ఏ దేశమేగినా కులమతాలు భాషలకు
అతీతంగా అందరితో కలిసిపోయి
భారతదేశ ఔన్నత్యాన్ని చాటుతూ
కట్టూ బొట్టూతో తమ ముద్రను వేసే భారతీయులు

భారతదేశ సంస్కృతీ సాంప్రదాయాలను
ఇతిహాస పురాణాలను దైవభక్తీ దేశభక్తీ
ముందుతరాలకు బోధిస్తూ
దేశ ప్రాభవాన్ని చాటే భారతీయులు

మత సామరస్యం ఐకమత్యంతో జీవిస్తూ
భారతీయులంతా వక్కటే
భరతమాత బిడ్డలం భరత జాతి మాది యని
సగర్వముగా చెప్పే భారతీయులం మనం

- పొన్నూరి భారతలక్ష్మి
ముంబై

# ప్రకృతి సుందర సోయగం

సాహితీ దర్పణం

కవిత

ఉషోదయపు కిరణాలు
సంధ్యా రంగుల చల్లని గాలులు.
పచ్చని పొలాలలో తెల్లని ముత్యాల లాంటి కొంగలు,
వర్షాకాలం వనాలలో ఆకులపై పడే నీటి బిందువుల
చిటపట చినుకుల
మధుర సంగీతం,
సప్తవర్ణ ఇంద్రధనుస్సుతో పోటీ పడే
సీతాకోకచిలుకల హొయలు
వసంత కాలపు సుమ బాలల పరిమళాలు
కోకిలమ్మ కొత్త స్వరాలు
గాలికి ఊగే వెదురు గీతాలు
రామచిలుకల సమావేశాలు
కష్టాన్ని మరచే కృషీవలుల
జానపద జాబిలి పాటలు
గిరులు, ఝరులు, విరులు, తరులు,
సమస్తం ప్రకృతి సుందర రూపం.

- బండారు శేషాద్రి
ముంబై

## వాటే టెక్నాలజీ...

బిచ్చగాడు : అమ్మా... అన్నం ఉంటే పెట్టమ్మా ఆకలేస్తుంది.
గృహిణి : ఇంకా వండలేదు. తర్వా త రా..
బిచ్చగాడు : ఇది నా సెల్ నంబర్. అన్నం అవగానే మిస్డ్ కాల్ ఇవ్వమ్మా.
గృహిణి : మిడ్ కాల్ ఎందుకులే, అన్నం అవ్వగానే వాట్సప్ లో అప్లోడ్ చేస్తా డౌన్లోడ్ చేసుకుని తిను



# గురుదేవులు

రచయిత
- జక్కని గంగాధర్

టీచింగ్ వృత్తి కాదు... విలువల జాతి నిర్మాణం..!
ఈ చిన్న కథ విన్నారా!
ఎండ... చెమట... ఈసురోమంటూ నడుస్తున్నాడు ఓ పెద్దమనిషి....! అనుకోకుండా ఓ యువకుడు ఎదురయ్యాడు... పలకరించాడు... వంగి, కాళ్లు మొక్కాడు...
మాస్టారూ, బాగున్నారా..? 'సర్, నన్ను గుర్తుపట్టలేదా..?
'ఎవరు బాబూ నువ్వు..? చూపు సరిగ్గా ఆనడంలేదు., గుర్తుపట్టలేకపోతున్నాను'
'సర్, నేను మీ ఓల్డ్ స్టూడెంట్ ను..'
'ఓహ్, నిజమా? సంతోషం, నాకు గుర్తు రావడం లేదు, ఏం చేస్తున్నావ్ బాబూ ఇప్పుడు..?
అంటే, బతకడానికి ఏం చేస్తున్నావ్ అని..?'
'నేను టీచరు అయ్యాను మాస్టారూ...'
'గుడ్, వెరీ గుడ్, నాలాగే టీచర్ అయ్యావన్నమాట..?'
'అవును సర్, నిజానికి టీచర్ కావడానికి మీరే స్ఫూర్తి తెలుసా..?'
'అదేంటి..? అదెలా..?'
'బహుశా మీకు గుర్తుండదు! ఓరోజు జరిగిన సంఘటన, నేను చెబుతాను, వినండి..!'
"ఓసారి నా ఫ్రెండ్ ఒకడు మంచి ఖరీదైన, మోడరన్ వాచీ స్కూల్ కి తెచ్చుకున్నాడు.
దాన్ని చూడగానే నాలో దొంగ బుద్ధి ప్రవేశించింది, చేతులు పీకేస్తున్నయ్, మనసు లాగేస్తోంది... ఎలాగైనా దాన్ని సొంతం చేసుకోవాలని అనుకున్నాను, వాడి జేబులో నుంచి లాఘవంగా దొంగతనం చేశాను.
కాసేపటికి వాడికి తన వాచీ పోయిందని తెలిసొచ్చింది. లబోదిబో మని ఏడ్చాడు.
టీచరుకి కంప్లయింట్ చేశాడు..!
అప్పుడు ఆ క్లాస్ టీచర్ మీరే..!
'ఒరేయ్ పిల్లలూ, ఇది మంచి పని కాదు! వాడి వాచీ ఎవరు తీశారో తిరిగి ఇచ్చేయండి, నేను క్షమిస్తాను, ఎవరినీ ఏమీ శిక్షించను!' అన్నారు మీరు.
నేనేమీ భయపడలేదు, నాకు ఇవ్వాలని లేదు, ఇవ్వడం కోసమా చోరీ చేసింది? అందుకే తిరిగి వాచీ ఇవ్వలేదు, ఇవ్వాలనే ఉద్దేశం నాకు ఉంటే కదా?
'అప్పుడు మీరేం చేశారో గుర్తుందా మీకు..?'
లికిటికీలు, తలుపులు మూసేశారు, అందరినీ ఓ సర్కిల్ గా నిలబెట్టారు. ప్రతి ఒక్కరి జేబు చెక్ చేస్తానన్నారు. కాకపోతే అందరినీ కళ్లు మూసుకోవాలని చెప్పారు.
జేబుల చెకింగ్ అయిపోయేవరకు కళ్లు తెరవొద్దని గట్టిగా హెచ్చరించారు.
తప్పదు కదా మరి, మీరు ఒక్కొక్కరి జేబూ చెక్ చేస్తూ వెళ్లారు, నా జేబులో దొరికింది మీకు,

సాహితీ దర్పణం

## ఆభాతి

కవిత

నిజాన్ని నిర్భయంగా తెలుపుతుంది
అన్యాయాన్ని నడిరొడ్డున నిలదీస్తుంది
ఆదర్శానికి అద్దంగా నిలబడుతుంది
మానవత్వాన్ని ముచ్చటగా చూపుతుంది.

గొప్పవాడినని విర్రవీగుతుంటే
తలపై లేమి కొమ్ములు చూపిస్తుంటే
బంగారు నగల జోరులో తూలుతు ఉంటే
అసలు సిసలైన మానవ రూపం చూపిస్తుంది.

ఆకాశానికి ఎంత ఎదిగినా
అద్భుతాలను ఎన్ని సృష్టించినా
అంతులేని ఆస్తులనెన్నైనా కూడబెట్టినా
నేల మట్టిని మరవద్దని తెలుపుతుంది.

మనిషిని మనిషిగా చూడాలంటూ
అంటరానితనం అరాచకమంటూ
పేదరికం మానవ జాతికి శాపమంటూ
నిక్కచ్చిగా నిర్మొహమాటంగా చెప్పుతుంది.

అనతికాల అలసిపోయిన జీవిత యాత్రలో
అంతిమ శ్వాసకే దిక్కుతెలియని పయనంలో
అగోచర శక్తులు సంధించే మారణహోమంలో
అగుపించని హృదయ స్పందన నందిస్తుంది.

మంచి చెడు నడవడికల మార్గంలో
మాలిన్యమైన ఆలోచనల దారుల్లో
మసక చీకట్ల మాయావి ఆటల్లో
మరో వైవిధ్య బతుకు బాటను నిర్మిస్తుంది.

ఈరబత్తిని రవి (ఈరవి)
భివండీ.

తీసుకున్నారు, అడ్డగోలుగా దొరికిపోయాను.

అనుకున్నాను, కానీ ఆ తరువాత కూడా మిగతా అందరి జేబులూ చెక్ చేశారు.

నాకు అర్థం కాలేదు...!

'వాచీ దొరికింది, కళ్లు తెరవండి!' అన్నారు మీరు.

అన్ని జేబుల తనిఖీలు పూర్తయిపోయాక... ఫలానా వారి జేబులో దొరికిందని మీరు చెప్పలేదు, నన్ను పట్టుకుని నాలుగు తగిలించలేదు, నలుగురిలో నా ఇజ్జత్ మీరు కాపాడారు!

అది తరువాత అర్థమైంది... ఒకసారి నాపై మీరు ఆరోజే దొంగ అనే ముద్ర వేసి ఉంటే, నిజంగానే దొంగగా మారిపోయి ఉండేవాడినేమో..?'

అలా నన్ను రక్షించారు మీరు..! నాలో ఓ మార్పు తెచ్చింది ఆనాటి ఎపిసోడ్...!

కనీసం మీరు పక్కకు తీసుకుపోయి నన్ను మందలించలేదు కూడా. నా అంతట నేనే మారిపోయేలా చేశారు. ఇప్పుడు గుర్తొచ్చిందా సర్..? కానీ నా దగ్గర వాచీ దొరికాక కూడా, నన్నెందుకు మందలించలేదు..? ఇప్పటికీ జవాబు దొరకని ప్రశ్న సర్, ఇప్పుడైనా చెప్పరా ప్లీజ్..."

'అప్పుడు ఆ టీచర్ సావధానంగా చెప్పాడు ఇలా...

"ఒరేయ్, మీరు నా పిల్లలురా..! నా బిడ్డలురా !! టీచరు పిల్లలను ప్రేమతో చూసుకుంటూ భయం, భక్తులు అలవడేట్లుగా పిల్లలును మార్చుతూ పాఠాలు చెప్పాలి!

ఆరోజు..

అందరి జేబులూ చెక్ చేశాను... నీ దగ్గర వాచీ దొరికాక నీమొహం చూసి, నిన్ను మందలిస్తే, ఇక నిన్ను చూసినప్పుడల్లా వీడు దొంగ అనేదే గుర్తొస్తుంది నాకు, ఫలితంగా బోధనలో వివక్షకు, నీపట్ల నాప్రవర్తనలో తేడాకు కారణం కావొచ్చు...!


అందుకేరా అబ్బాయ్, నేను కూడా ఫలానా వాళ్ల దగ్గర వాచీ దొరికింది అనే సంగతి నాకూ తెలియకుండా ఉండటం కోసం.... నేను కూడా కళ్లు మూసుకునే అందరి జేబులూ చెక్ చేశాను..."

అందుకే గురుబ్రహ్మ గురుర్విష్ణుః
గురుర్దేవో మహేశ్వర్ణ
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమ్మ

ఒకదేశం ఉన్నత స్థితిలో ఉంది అంటే దానికి కారణం ఇలాటి గొప్ప ఉపాధ్యాయుల వల్లనే!

**ఆనందాశృవులతో ఉపాధ్యాయులందరికీ అంకితం...**

## జరిగిన కార్యక్రమాల దర్పణం




### తేది 22.04.2022, శుక్రవారము ఉదయం 10.00 గం॥ లకు జబర్దస్త్ ధూంధాం

ఆంధ్రమహాసభ ఆధ్వర్యంలో ముంబై లో జబర్దస్త్ ధూంధాం పేరుతో వినోదభరిత కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్ర మహాసభ ఆడి టోరియంలో శుక్రవారం రాత్రి జరిగిన ఈ కార్యక్ర మానికి పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు హాజరయ్యారు. ఉగాదిని పురస్కరించుకొని నిర్వహిరచిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాదకు చెందిన సీనియర్ న్యాయవాది, ఏబీపీఎస్ మహిళా అధ్యక్షురాలు వసంత దుష్యంతల హాజర య్యారు. ఈ కార్యక్రమంలో జబర్దస్ట్ కామెడీ కళాకా రులైన సునామీ సుధాకర్, హరిత, జితేందరోపా టు ఇతర కళాకారులు పాల్గొని తమదైన ప్రతిభను కనబర్చి అందరినీ అలరించారు. ఈ సందర్భం గా భరత నాట్యం, కూచిపూడి, బంజారా నృత్యా లతో కళాకారులు అందరినీ మంత్రముగ్ధులని చేశారు. సిరిసిల్లకు చెందిన నాట్య గురువులు శ్రీకళబు అశోక్, శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ, హైదరా బాద్కు చెందిన శ్రీమతి సంధ్యారాణి, శ్రీ లహరి క్లాసికల్ డాన్స్ అకాడమీ, కరీంనగర్ హుజూ రాబా దకు చెందిన గురు శ్వేత తమ తమ శిష్య బృందా లతో పాల్గొన్నారు. కార్యక్రమంలో వీరందరూ తమ దైన ప్రతిభను కనబరిచి అందరినీ ఆకట్టుకున్నారు.

ముఖ్యఅతిథిని సన్మానిస్తున్న మహా సభ పదాధికారులు ఈ సందర్భంగా ముఖ్యఅతిథి వసంత దుశ్యంత లను ఆంధ్రమహా మహాసభ పదాధికారులు సత్క రించారు. అదేవిధంగా కళాకారులందరికీ మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందించి శాలువ, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మహాసభ ట్రస్టీ చైర్మన్ పోతు రాజారాం , సెక్రటరీ వాసాల శ్రీహరి (వంశీ), అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి తాళ్ల నరేష్, కోశాధికారి బింగి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు డాక్టర్ రాధామోహన్, బడుగు విశ్వనాథ్, నడిమెట్ల యెల్లప్ప, సంయుక్త కార్యదర్శులు మచ్చ సుజాత, గాజెంగి వెంకటేశ్, మహిళా అధ్యక్షురాలు సోమల్ లత, సెక్రటరీ నడిమెట్ల భారతి, మేనేజ్ మెంట్ సభ్యులు పిచిక రత్నమాల, తాటికొండ మోతిరాం, సాదుల రమేష్, సూరుకుట్ల సురేశ్, శేర్ల ప్రహ్లాద్, రాంపెల్లి /నేశ్వర్, వేముల రాంచందర్, వాసాల గంగాధర్, వీరబత్తిని సత్యనారాయణ, మహిళ శాఖ కమిటి సభ్యులు చిలివేరి విజయ, మిట్టపెల్లి మమత తదితరులు పాల్గొన్నారు.

# Wuhan Proposed and Dharavi Disposed

**Shri JILLA GOVARDHAN**
**Asstt PF Commissioner (Rtd)**



Last 20th Century (in 1918), witnessed a deadly virus namely, Spanish Flu that gripped European nations particularly Spain, Italy, France, Great Britain and US, killing millions of people. It seems history repeats itself indeed ! In December 2019, Corona virus an unheard variant, traced in Wuhan, the largest city of Hubei province of central China, that affected entire mankind on earth, similar to that of Spanish Flu ! Inspite of latest advance medical science, no diagnosis nor medicine was in sight initially. Deaths started multiplying in Wuhan and neighbouring localities of Hubei (China) within no time. It was too late when this news reached to World Health Organization (W.H.O); and this epidemic already crossed the territories of Asian countries, spreading its wings to US, Europe and Australia. World medical fraternity was at loss to find immediate vaccine for this new killer virus.

As expected it reached India when a patient with Corona virus detected in Kerala on January 30, 2020. On March 12, 2020 Gulbarga town of Karnataka reported the death of first Corona virus patient in our country.



The first case of Coronavirus detected in Maharashtra (Pune) on March 9, 2020, followed with Mumbai. Fear spread amongst Mumbaikars a city with 2.2 crores population ! And ofcourse one case of Corona patient also traced in Dharavi, the largest slum area of Asia on 1st April 2020. A 56 year old garment worker, detected with Corona positive was admitted in Sion hospital and died after six days. Alarm bells started ringing not only in Dharavi but also in Boribunder Head quarters of BMC.

Situated at Sion Bandra link Road, Dharavi, comprising of 2.5 sq km area, has 8.5 lacs residents. This locality can boast itself as mini India, as many people migrated and settled here from every corner of the country. Most of them are daily wage earners, small business families, majority are below poverty line, residing in 9x10' tenements. If these people infected with virus, it is felt, one can find no quarantine, isolation facilites here. An uphill task for civic authorities to contain the dreaded virus.

Cases started increasing as day in and day out. On 18th April 2020, it is reported Dharavi witnessed over 200 positive cases. Doubling rate of positive cases started increasing rapidly. Neighbouring Lokmanaya Tilak Hospital, Sion, overcrowded with pandemic patients. There was a beeline of ambulances running with patients to K.E.M and Kasturba and other private Hospitals. Containing this virus became paramount importance to the government and civic administration failing, entire metropolis will be under the threat of catastrophe with this killer virus. To add to the woes, there was lack of coordination between then Civic Chief Mr Pravin Paradeshi and Mr Ajoy Mehta, Chief Secretary, Govt of Maharashtra.

Beauracratic supremacy, ego factor was the priority of these guys instead of tackling the pandemic. On otherside, as the health care staff also affected with the virus, the hospitals found shortage of Doctors and staff nurses. There were instances when dead bodies piled up and kept aside adjacent to the patients beds of a ward corner in Sion hospital, due to insufficient mortuary cabinets and lack of sanitation staff on duty to clear. As situation going out of control, the State Chief Minister replaced Mr Pardesi and Mr Iqbal Singh Chahal, an1989 batch IAS officer is posted as new Municipal Chief Commissioner and assigned him with full powers to tackle the grave situation.

Upon taking the charge as Civic Chief on May 8, 2020, Mr Chahal personally visited the bylanes of Dharavi and took stock of the ground facts. He held elaborate discussions with his senior officers and drew out a plan to handle the task. Committees headed by Dr Sanjay Oak, Dr Avinash Supe, former Deans of JJ Hospital and KEM Hospital respectively, were formed by the govt, with eminent city Doctors of private hospitals as its Members, were constituted to advice and monitor the situation. Patients with symetic, serious and critically serious were classified for required treatments in hospitals and in Covid centres, based on the gravity of the virus. Covid War Rooms were also formed in every ward, to seek ground report of the of the virus spike on day to day basis.The entire Metropolis consisting of 24 municipal wards were divided into seven zones; each zone was headed by an IAS officer, entrusted exclusively to tackle covid situation in respective zone.

A massive plan to open Jumbo Centres to treat the patients with all amenities including health staff is proposed. All schools and lodges in slum areas of the zones were converted into quarantine centres to accommodate symetic patients. With 'Mission Dharavi', the civic administration started door to door visits with '3 T' slogans on public address system ie. 'Testing, Tracing and Treating' attended the patients of positive cases. It is reported, around 47,500 families were visited by Municipal health staff for this herculean task during that turbulent period.




## “శుభకృత్” నామ సంవత్సరం

సాహితీ దర్పణం

కవిత

వచ్చింది “శుభకృత్ ‘ నామం
పేరులోనే వుంది శుభం
జరగాలని వేడుకుందాం
ఈ ఏడు అంతా లాభం
గడచిన చేదు అనుభవాలను
మరచి స్వాగతిద్దాం..
ఈ ఏడును...
ఏడుకొండలవాడిని తలచుకుంటూ
ఏ కీడు రాకుండా కాపాడమని
మా తోడు కలకాలం ఉండమని
కష్ట నష్టాలను పారద్రోలి
ఆయురారోగ్యాలతో
ఆశీర్వదించమని
కోయిల రాగాల కోటిగొంతులు
“కోవిడ్” మరిపించి శుభకృత్ ను తెచ్చె
కవికలం నుండి కవితలు వేతెంచే
వెతలన్ని పోయి గతాన్ని మరపించే
మనసంత నిండె వసంత ఋతుతో
నా కలమంతా నిండె పదాలబలంతో
శుభం శుభమంటూ..
‘శుభకృత్’ ను స్వాగతిస్తూ.

– ఆనందభారతి,
ముంబయి

Entire Dharavi converted into Red zone, Yellow Zone and Green zone based on the gravity of the virus to treat patients.

Mr Lav Agarwal, Jt Secretary, Union Health Ministry, New Delhi, made frequent visits with his team to Dharavi, as this spot was the barometer to analyse the spike status of the pandemic situation in Mumbai, for submitting his report to the PM Office. Controlling the virus in Dharavi was the primary concern of the Union Health Ministry.

There are about 450 public toilets in Dharavi, which are uninterruptedly used by the people. The sanitary staff was deployed to sanitise these premises every hour to avoid the virus contract. Strict monitoring of lockdown in Dharavi was implemented wherein local youngsters formed human chains on 24x7 basis to assist police authorities No person was allowed to move out or allowed to enter in Dharavi. Voluntary service agencies and Lions Clubs' Members in the area, extended support to local police staff to distribute free food packets, food grains to the local people who were jobless during lock down.

With the relentless efforts of entire civic administrative and health workers, monitoring of Covid Task Force, the rising cases gradually decreased in Dharavi. The doubling rate which was 18 days in April 2020, was bented down to 108 days in June 2020, a solace to all concerned. Though the positive cases increased in Dharavi and rest of Mumbai, early detection if the virus considerably reduced the death ratio of the patients, unlike in western countries. The success story of Mission Dharavi proved, though Coronavirus originated in Wuhan (China), Dharavi (Mumbai) succeeded to eradicate it with the effective management of all concerned including common citizens who adhered to the instructions of the health workers. And on Christmas day, viz. 25th December 2020, Dharavi reported zero positive cases much to the surprise of WHO officials !

Bouquets poured in as foreign newspapers New York Times, Los Angeles Times praised Mumbai Civic authorities and medical faculties for controlling the pandemic in Dharavi within no time, while cases and deaths mounted unabated in West.

■ ■ ■

## పల్లె - పట్నం

సాహితీ దర్పణం

పచ్చటాకు, పాడి ఆవు
గొర్రెలమంద, గొల్లభామ
లేత చిగురు వగరుకాయ
వాగు సొగసు చేప పులుసు
తుంగ దిబ్బ తుంటి క్షుర
గిజిగాడు, గండు తుమ్మెద
సజ్జ చేను సాలె గూడు
జోడి యెద్దు జొన్న చేను
పచ్చని చేలు  పల్లె యాస
కోడి క్షుత, కొర్రమీను
ఊట చెలిమె ,ఊరగాయ
కంచే రేగు కందికాయ
వరుసలతో పిలుపులు
సరసమైన మనుషులు
నాపల్లె అందం చూడతరమా..!!

అదే మన నగరాలలో
ఉరుకుల పరుగుల జీవనం
అంతేలేని జన సమూహం
పది అడుగుల గుడిసెలో
పది మంది జీవనం
వలస జీవుల బ్రతుకు పోరాటం


కారులో తిరిగే దొరలు కొందరు
కడుపు కూటి కోసం
కష్టపడేవారు ఎందరెందరో
అందమైన భవనాలు,
ఆకాశ హర్మ్యాన్యాలు మరేన్నో
టెక్నాలజీతొ  జీవనం
మహా నగరంలో  మాయలు
సకలజనుల సమ్మేళనం
ఆర్థిక వ్యవస్థకు లాభదాయకం
పల్లె పట్నం కాదు వేరు
అమ్మ నాన్నలా బంధం తీరు.

\- వెల్మజాల నర్సింహా

కవిత

## మీ సేవలో... మహాసభ

### మీ విజ్ఞానం కోసం




పుస్తకం హస్త భూషణం అన్నారు కదా..! అంతేకాదు.. పుస్తకాలు మస్తిష్కాలని వెలిగించే దీపాలు కూడా...! పుస్తకాలు లేని ఇల్లు స్మశానంతో సమానమని ఓ సామెత కూడా ఉంది. పుస్తకాలు మన ఆత్మీయ నేస్తాలు కూడా...! మరి అలాంటి అమూల్యమైన గ్రంథాలు దాదాపు 8 వేల వరకు అందుబాటుల, ఆంధ్రమహా సభ గ్రంథాలయంలో మీ కోసం ఎదురుచూస్తున్నాయి. వచ్చేయండి..!

### క్రీడలకు ప్రోత్సాహం



తెలుగు యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు మహాసభ తీవ్రంగా కృషి చేస్తోంది. చదరంగం, క్యారం, స్కేటింగ్ శిక్షణా తరగతుల్ని నిర్వహిస్తోంది. వాలీబాల్, క్రికెట్, కబడ్డీ జట్టుల్ని ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా జరిగే టోర్నమెంటుల్లో పాల్గొనేందుకు సహకరిస్తోంది.

---

**పదాలు తెలియని పెదవులకు**
**అమృతవాక్యం అమ్మ...**
**ఆమె చల్లని ఒడిలో మొదలైంది**
**ఈ జన్మ**





## అమ్మలగన్న అమ్మలకు ..
## "అంతర్జాతీయ మాతృ దినోత్సవ"
## శుభాకాంక్షలు..



**శ్రీ బింగి సత్యనారాయణ**
కోశాధికారి, ది బొంబాయి ఆంధ్ర మహాసభ

**శ్రీ వీరబత్తిని సత్యనారాయణ**
స్పేషల్ ఇన్వైటీ, ది బొంబాయి ఆంధ్ర మహాసభ

## దినదినం గండం

విరిసీ విరియని పసిమొగ్గలు
మదమెక్కిన కూర జంతువుల్లా
పైశాచికం( మత్తు)లో కళ్లుమూసుకుపోయి
క్షణం సుఖం కోసం
వికసించని పువ్వులను ఛిదిమేస్తూ
నిండు నూరేళ్ల జీవితాన్ని నాశనం చేస్తుంటే
చట్టాలు ఎన్ని తెచ్చిన చట్టాలు చుట్టాలుగా
మార్చుకుంటూ
అధికార ధనబలంతో అతిధులుగా తిరిగి
వస్తున్నారు
రక్షించే వారే భక్షి స్తుంటే
ప్రమాదం ఏ రూపంలో వస్తుందో
ఎవరి రూపంలో వస్తుందో
దిన దినం గండమే
ఎవరి చేతిలో నలిగి పోతామని
ఆడపిల్లలు గా పుట్టడం నేరమా!

**– చాపల మహేందర్**

కవిత

## నా పల్లె పిలిచింది

నా పల్లెపిలిచింది
నా పల్లెలో ప్రకృతి పరచెను,
పచ్చగడ్డి తివాచీలు నేలపైన,
తోటలో పూలు చిలుకలు,
సితకోక చిలుకలు, తుమ్మెదలు,
చల్లని చెట్ల మధ్యన చక్కని బాటలు
కోవెల కూకూహో రాగాలు
ఆయువు పెరిగే, సహజవాయువులు
ఆవులు, మేకల మందలు,
వాహన శబ్దాలలే వహన్యం.
మనశ్శాంతి మిన్న
సెలమేరు వంకలేగాని,
మురుక్కాలువలు తేవచట,
వెన్నముకైన రైతన్నల
పచ్చని పంట పోలాలు,
అమృతాన్నిచ్చే తాటి ఈతవానాలు,
అమ్మలు చెప్పే వీగాధలు,
ముగ్గులు వేసే ఆడపిల్లలు,
బతుకమ్మ ఆటపాటలు,
సల్లగ దీవించే పోయెనాలు,
నాపల్లె పిలుస్తుంది
రండి, రారండి...

**జిందం రామ్‌దాస్,**
**వర్ని**

## నేటి ఉగాది

ఉగాది ఉత్తమ కవిత
అనాదిలో ఆది ఉంది
ఆదిలో అగాధం ఉంది
అభ్యుదయం – ఉగాది వేడుకలో ఉంది

వేదంలో నాదం ఉంది
నాదంలో వినోదం ఉంది
వినోదంలో విధి విధానం ఉంది
విధి విధానం ఉగాది వేడుక లో ఉంది

యుగంలో యాగం ఉంది
యాగంలో ప్రయోగం ఉంది
పంచాంగం ఉగాది వేడుకలో ఉంది

ప్రకృతిలో పర్యావరణం ఉంది
పర్యావరణంలో పచ్చిక ఉంది
పచ్చికలో పచ్చడి ఉంది
పచ్చడి ఉగాది వేడుకలో ఉంది

సభలో సాంప్రదాయం ఉంది
సాంప్రదాయంలో స్వాగతం ఉంది
స్వాగతంలో సాహిత్యం ఉంది
సాహిత్యం సర్వదా ఉగాది వేడుకలో
ఉంది

**- తోట సుదర్శన్**
**వర్ని**

## ఉగాది

ప్రకృతి పండుగ
వసంత పండుగ
షడ్రుచుల ఐక్యత
పచ్చడి పండుగ
ఆరోగ్య పండుగ
తెలుగోళ్ళ తొలి పండుగ,
కవులకవిత్వం .
ఆరంభం పండుగ
శ్రీరామనవమి
నవరాత్రుల పండుగ
యుగ ఆరంభం
ఉగాది పండుగ

సృష్టి శ్రీకారం బ్రహ్మ దేవుని పండుగ
లేత చిగుళ్ళు
మెసవిన
కోయిలల
కుహూ కుహూ
రాగాల పండుగ
పంచాంగ శ్రవణం
భవిష్యత్తు సుఖం
ఆనంద పండుగ
అమృత భారతీ
స్వాతంత్ర్య పండుగ
భారత
భాగ్య విధాత పండుగ
ఆబాల గోపాల
సుఖ శాంతుల

శుభమ్ పండుగ తెలుగు వారందరికీ
నూతన సంవత్సర శుభకృత్ నామ
ఉగాది పండుగ
శుభాకాంక్షలు

**- యెల్ది సుదర్శన్ పద్మశాలి,**
**ముంబయి**

సాహితీ దర్పణం



# అమ్మ

1. మహిమ ఉన్న బ్రహ్మ కన్న
మహిమ లేని అమ్మ మిన్న.
మనకు ఎక్కడెన్ని ఉన్న
అమ్మ మమతె అమృతమన్న !

2. అమ్మ ప్రేమ అమృతముననె
అంతటి ఆ కృష్ణుడెదిగె.
ఆ విశ్వము నోట చూపి
అమ్మ నహొ తరింప జేసె !

3. దేవుడె ఆ యశోదమ్మ
మమతకె గద కట్టుబడెను.
క్రిష్ణుని ఱోలుకు కట్టిన
ఘనత అమ్మకే దక్కెను.

4. కైకేయీ అమ్మ మనసు–
కంకితమయె ఆ రాముడు !
కన్న తండ్రి నిడిసి నడిసి
కారడవుల పాలయ్యెను !

5. కన్న ప్రేమ కన్న మిన్న
పెంచిన యా ప్రేమదె యని
కైకేయి, యశోదమ్మల
పెంచిన ప్రేమలె ఋజువులు !

6. కన్న బిడ్డ ఎక్కడున్న
అమ్మ మనసు బిడ్డ కడనె.
అమ్మ మనసు కారాటము
కన్న బిడ్డ శ్రేయస్సుకు !

7. బిడ్డ మనసు కుబలాటము
తన తల్లిని చూడాలని !
బిడ్డ తప్పి పోతె బెంగ
తన తల్లిని చూడాలని !

8. బిడ్డ కొరకు తపియించును
ప్రాణమిడుచు ఘడియ లోను.
బిడ్డ కొరకు అమ్మ పడే
తపన వర్ణనాతీతము !

9. అమ్మ యనగ నెవ్వరనిన
ఎంత చెప్పినా తక్కువె.
అమ్మయె ప్రత్యక్ష దైవ –
మిలలొ అందుకన్నరేమొ !

10. బిడ్డె నాకు సర్వమనుచు
ఎడ్డి తల్లి కాలోచన !
బిడ్డె హాయిగుంటె చాలు
దొడ్డ మనసు కదే తృప్తి.

11. బిడ్డ ఎదుగుదలకు అమ్మ
ప్రీతిగ చనుబాలిచ్చును.
బిడ్డ ఎదిగి పెద్ద యవగ
పెండ్లి చేసి దీవించును.

12. తన తనయుల కాపురములు
తన ఆశల గోపురములు !
అపుడు అమ్మ కారాటము
మనుమలతో ఆడాలని !

13. ఏనాడసలుంచుకోదు
బిడ్డల యెడ తల్లి కునుసు.
కనుల ఎదుట బిడ్డ ఉంటె
ఆకలి మంటనె మరచును.

14. ఆకలైన అమ్మ కడుపు
అమ్మ పిలుపుతో నిండును.
తనను బిడ్డ తిడుతు ఉన్న
తన ఖర్మని ఊరు కొనును.

15. ఆలుమగలు కలిసి ఉంటె
అమ్మ మనసు కదే తృప్తి.
కోడలెంత కానిదైన
కొడుకు కొరకు సహియించును.

16. తల్లి పెంపకమున ఎంతొ
కష్ట పడే ఇష్టముంది.
తల్లి మమత కేది సాటి ?!
అమ్మ మనసు కేది పోటి ?!

17. బిడ్డను ఆ దేవుడినీ
ఎదుట నిలిపి చూపెడుతూ
ఎవ్వరు కావాలంటే
బిడ్డనె కోరేను తల్లి.

18. అంత ప్రేమ బిడ్డంటే
కడుపు తీపి తల్లికీ !
ఢిల్లికి తను రాజైనా
తల్లికి కొడుకే ఎప్పుడు.

19. నిరుపమాన సిరి ఉన్నను
నిరుపేదగ తానున్నను
బిడ్డ నిడిసి ఎపుడుండదు.
ప్రేమకు నిరుపేద కాదు.

20. బిడ్డకు ఏమన్న అయితె
తల్లడిల్లు తల్లి గుండె.
బిడ్డ క్షేమమునకు అమ్మ
ప్రాణములైనిచ్చు చుండె.

21. తల్లి బిడ్డ లనుబంధము
కళ్ళు చెమ్మగిల్ల జేయు.
అది ఎద మీటే బంధము.
సుధ రుచి చూపే చందము.

22. అంతులేని దమ్మ మనసు !
పరిధెఱుగని దమ్మ మమత !
మరపురాని దమ్మ పిలుపు !
ప్రతి ప్రయాస కమ్మ తలపె !

23. తనువుకు దెబ్బలు తగిలిన
తక్షణమే అమ్మా యని
అరచి తేరుకుందుము గద !
అమ్మ ఎంత కానిదైన !

24. అమ్మ మమతకూ ఏదీ
అడ్డ మవదు ఏనాటికి !
అమ్మ మమతలోనె ఇమిడి
అలరునదదె గొప్ప తనము !

25. ఇదిరా ఆ అమ్మ మనసు !
ఎవరికి అర్థము కానిది !
అమ్మ ! నీకు నీ మమతకు
వందన మందుకె ! అందుకొ !

26. మొదట అమ్మ కడుపు లోనె
నవ మాసము లెదిగి ఒదిగి
పురిటి నొప్పులెన్నొ పడగ
బయట పడీ పెరిగితిమిల !

27. అమ్మా ! నను గన్న తల్లి !
మమతల సుధ కల్పవల్లి !
నీవె మాతృ దేవో భవ !
అని స్మరించి తరించెదను !

**రుద్ర మాణిక్యం (కవి రత్న)**
**జగిత్యాల.**



# S.V. EDU CENTRE
## (Education with Dedication & Innovation)

SINCE : 1985

**37 YEARS**
TRUSTED BY MANY STUDENTS

**Most Trusted & Result Oriented Academic Partner Since 1985**



**Sir Sahadev G. Bhoga**
**Principal**



## SCIENCE
FYJC — JEE (Mains), NEET, MHT-CET — SYJC

## COMMERCE
FYJC — ALL SUBJECTS — SYJC

Special Batch for Bifocal Subjects (Electronics & Computer Sci.)



**SATYAPAL G. BHOGA**
Principal : S.V.EDUCARE

**Admissions available for Std.**

# IX
# VIII

*WE NOT ONLY TEACH WE MAKE THEM TO PREPARE FOR*
**BOARD EXAM**

# X(S.S.C.)




## S.V. Educare
Learn . Educate . Change

SINCE : 1985

Motivation & Education

9869079306 / 9987578062 / 8097575809/ 8082428786